# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 272 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | నవంబర్ 11-11-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


## గ్రూప్-3 పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల

### ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు

హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ ఆదివారం విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 -మిగతా 2 లో



## ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..

### అమరుడైన ఆర్మీ.. ముగ్గురు జవాన్లకు గాయాలు

### కిశ్త్‌వాడ్ జిల్లాలో ఘటన

శీనగర్

జమ్మూకాశ్మీర్ లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రత బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి అమరుడయ్యాడు. -మిగతా 2 లో

## బుల్డోజర్ న్యాయం తగదు

- పౌరుల గొంతుకలను బెదిరింపులతో అణచలేరు
- ప్రజలకు భద్రత కల్పించేది ఆవాసాలే
- వాటి కూల్చివేతలో చట్టప్రకారమే వ్యవహరించాలి
- లేకుంటే ఆస్తి హక్కు మృతప్రాయమే
- యూపీ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)న్యూఢిల్లీ

బుల్డోజర్ల ద్వారా న్యాయాన్ని అందించడం ఏ నాగరిక న్యాయ వ్యవస్థకూ తెలియని విషయమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం అది ఆమోదయోగ్యం కాదని -మిగతా 2 లో



## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

- క్రోని క్యాపిటలిస్టుల నుంచి జార్ఖండ్‌ను రక్షించండి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)హైదరాబాద్

అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్టుల నుంచి జార్ఖండ్‌కు విముక్తి కల్పించండి ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఆదివారం జార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో పెద్ద -మిగతా 2 లో



## రుణ మాఫీ, రైతు భరోసా బోగస్

- మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ అబద్ధాల ప్రచారం
- మాజీ మంత్రి హరాశ్‌రావు

నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) హైదరాబాద్

రైతుబంధు బోగస్, రుణమాఫీ బోగస్, వరికి బోనస్ బోగస్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు రేవంత్‌రెడ్డి

-మిగతా 2 లో



## సాగు నీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

- ప్రతి గ్రామానికీ బీటీ రోడ్ల నిర్మాణం
- పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి
- 110 కోట్లతో నిర్మించనున్న కారిడార్ రోడ్డు,
- ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) మహబూబ్‌నగర్

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు సీఎం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. -మిగతా 2 లో

## బీసీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ వెన్నుపోటు



- ప్రభుత్వంపై నమ్మకం లేదు
- సర్వేపై ప్రజలు నిలదీస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హనుమకొండ నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

బీసీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) విమర్శించారు. ఆదివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం వినయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన -మిగతా 2 లో

## పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

- పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు
- నామినేటెడ్ పదవులు పొందిన వారితో సిఎం చంద్రబాబు

నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) అమరావతి

పొలిటికల్ గవర్నెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశామని ఆ పదవులు పొందిన నేతలతో టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అందుకే ఇచ్చిన పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని -మిగతా 2 లో



# సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

(మొదటి తరువాయి)

అనంతరం శ్రీ కురుమూర్తి స్థాన దేవస్థానానికి రూ.110 కోట్లతో నిర్మించనున్న కారిడార్ రోడ్డు, ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. వారం క్రితం స్థానిక ఎమ్మెల్యేలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. సుమారు 900 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయానికి పేదల తిరుపతిగా పేరుగాంచిందని, ఈ పుణ్యక్షేత్రానికి ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. అయినా ఇక్కడ వసతుల కొరత ఉందని, అందుకే దేవాలయ అభివృద్ధితో పాటు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే సూచనలతో నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు.
వలసలకు మారుపేరుగా ఉన్న పాలమూరు జిల్లాలో కిలోమీటర్ల కొద్ది కృష్ణమ్మ ప్రవహిస్తున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో ఇప్పటికీ ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లడం దురదృష్టకరమన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ అభివర్ణించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న నెట్టెంపాడు, పాలమూరు, తదితర అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టంచేశారు. మక్తల్, నారాయణపేట ప్రజలు సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రాజెక్టులు పూర్తిచేసి కృష్ణానీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొందరు అభివృద్ధిని ఆడ్డుకోవడానికి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, వారిని తన జిల్లా ప్రజలు క్షమించరని అన్నారు. ఒకవేళ అడ్డుకుంటే జిల్లా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పారు. పాలమూరు జిల్లా నుంచి 2 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అమరరాజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. బీటి రోడ్డు లేని గ్రామం, తండా రాష్ట్రంలో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. విద్యా వైద్యం, ఉపాధిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహతో ప్రతినెలా సమీక్ష చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజ నర్సింహ, ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, డా. వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్, మైనార్టీ కార్పొరేషన్ అధిపతి ఒబేదుల కోత్వాల్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర, జిల్లా ఎస్పీ జానకి, సంస్థానాదేశులు అధ్యక్షులు శ్రీరాం భూపాల్, ఆలయ చైర్మెన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# బుల్డోజర్ న్యాయం తగదు

(మొదటి తరువాయి)

స్పష్టం చేసింది. ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరిస్తూ పౌరుల గొంతుకలను అణచివేయలేరని తెలిపింది. ఇలాంటి చర్యలను అనుమతిస్తే 300–ఏ కింద రాజ్యాంగం గుర్తించిన ఆస్తి హక్కు మృతప్రాయం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం చెప్పింది. ఈ నెల 6వ తేదీన ఇచ్చిన ఆదేశాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2019లో రహదారి విస్తరణ పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ వ్యక్తి ఇంటిని కూల్చివేసింది. నోటీసు ఇవ్వకుండానే ప్రభుత్వం తన ఇంటిని ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ వ్యక్తికి నష్టపరిహారంగా ఇరవై ఐదు లక్షల రూపాయలు అందజేయాలని ఆదేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలు శనివారం మీడియాకు అందుబాటులోకి వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్య ఏకపక్షంగా ఉన్నదని, ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా అధికార దర్పంతో ప్రవర్తించారని, ఇలాంటి చర్యలకు చట్టపరంగా అనుమతి లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారిని లేదా ఏ విభాగాన్ని అయినా ఇలాంటి చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడడానికి అనుమతిస్తే వారు కొందరిని లక్ష్యంగా చేసుకొని ప్రతీకారంతో ఆస్తులను కూల్చివేసే ప్రమాదం ఉన్నదని తెలిపింది. 'పౌరుల ఆస్తులు, ఇళ్లను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతుకలను అణచివేయలేరు. మానవులకు అంతిమంగా భద్రత కల్పించేది నివాస స్థలమే. ప్రజల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించడాన్ని, ఆక్రమణలను చట్టం నిస్సందేహంగా క్షమించదు. చట్టవిరుద్ధమైన ఆక్రమణల విషయంలో మున్సిపల్, పట్టణ ప్రణాళిక చట్టాలలో అనేక నిబంధనలు ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో వివరించింది. చట్టాలు అమలులో ఉన్నప్పుడు వాటిలో ఉన్న రక్షణ చర్యలను విధిగా గమనించాలని సుప్రీంకోర్టు సూచించింది. పౌరుల ఆస్తులపై చర్య తీసుకోవడానికి ముందు తప్పనిసరిగా పాటించాల్సిన విధానపరమైన మార్గదర్శకాలను నిర్దేశించుకోవాలని సలహా ఇచ్చింది. చట్టవిరుద్ధమైన చర్యలను అనుమతించే లేదా వాటికి పాల్పడే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చెప్పింది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై తప్పనిసరిగా క్రిమినల్ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని, వారు ఏ చర్య తీసుకున్నప్పటికీ అది చట్టబద్ధంగానే ఉండాలని తెలిపింది. రహదారి విస్తరణ ప్రాజెక్టును చేపట్టే ముందు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని విభాగాలు రికార్డులు, మ్యాప్‌ల ద్వారా రోడ్డు వెడల్పును తప్పనిసరిగా నిర్ధారించాలని సూచించింది. రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించి ప్రస్తుత రహదారిపై ఏవైనా ఆక్రమణలు ఉన్నాయని భావిస్తే వాటిని నిర్ధారించడానికి సర్వే జరపాలని, ఆ తర్వాత సరిహద్దులను నిర్ణయించాలని తెలిపింది. ఒకవేళ ఆక్రమణలు జరిగాయని గుర్తిస్తే ముందుగా సంబంధిత వ్యక్తులకు లిఖితపూర్వక నోటీసు అందించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దానిపై అభ్యంతరాలు వ్యక్తమైతే సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పరిష్కరించాలని చెప్పింది. అభ్యంతరాలను తిరస్కరిస్తే తీసుకోబోయే చర్యను సహేతుకంగా నోటీసు ద్వారా తెలియజేయాలని, సంబంధిత వ్యక్తులు వాటిపై స్పందించకపోతే అప్పుడు చట్టప్రకారం ఆక్రమణలు తొలగించవచ్చునని తెలిపింది. విస్తరణ కోసం ప్రస్తుతం ఉన్న రహదారి సరిపోని పక్షంలో చట్టప్రకారం వ్యక్తుల భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టవచ్చునని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో అక్రమ కూల్చివేతకు కారకులైన అధికారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరపాల్సిందిగా సుప్రీంకోర్టు తన ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

# బీసీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ వెన్నుపోటు

(మొదటి తరువాయి)

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ ఇచ్చి ఏడాది పూర్తయినా ఒక్క అడుగు ముందుకు పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఓట్ల కోసమే కులగణన చేపట్టారని అన్నారు. దళితబంధు కాదు.. అంబేద్కర్ బంధుతో రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిన మాటలు నీటిమూటల య్యాయని తెలిపారు. నేడు రైతుబంధు, రైతు భరోసా ఏమైందని, పింఛన్లు రూ.4000 ఇస్తామని చెప్పి ఉన్న పింఛను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. కులగణన పేరుతో ఇంటికి వస్తే ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని తెలిపారు. ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోకి తీసుకువస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకొచ్చాక మోసం చేసిన రేవంత్‌రెడ్డి.. బీసీ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. బీసీ కుల గణన చేయాల్సిందేనని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినాకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం లేకనే కులగణనకు వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. 60 ఏండ్ల పాటు బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేని దరిద్రపు చరిత్ర కాంగ్రెస్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదనా చారి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, డాక్టర్ టి. రాజయ్య, నన్నపనేని నరేందర్, మాజీ కుడా చైర్మెన్ సుందర్ రాజు యాదవ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

(మొదటి తరువాయి)

సూచించారు. నామినేటెడ్ పదవుల రెండో జాబితా శనివారం విడుదలైన సంగతి తెలిసిందే. పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌తో మరింత కచ్చితత్వంతో క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశామన్నారు. ఎంతోమంది ఆశావాహులు ఉన్నా కష్టపడ్డ వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ఎంపిక చేశామని వివరించారు. పార్టీ కోసం చేసిన పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చిందని తెలిపారు. పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంభించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని ఐదేళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించామన్నారు. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు కల్పించామని వివరించారు. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా టిడిపి నిలుస్తుందని తెలిపారు. చాలా మంది బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, గ్రామ, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తామని వెల్లడించారు. ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్‌షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే మారుమూల గ్రామంలో ఉన్న వారికీ పదవి లభిస్తుందనేది ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థమైందన్నారు. ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారని, పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో అవకాశం పొందారని నాయకులనుద్దేశించి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తామని వివరించారు. ఇంకా చాలా మందికి కార్పొరేషన్ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే తమ నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. పదువులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని, అహంకారం, హడావుడి కనిపించకూడదని సూచించారు.

# రుణ మాఫీ, రైతు భరోసా బోగస్

(మొదటి తరువాయి)

ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్దాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామనీ, రూ.17వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని ప్రశ్నించారు.రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో మద్దతు ధరకు వడ్లు కొనకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.1,900కే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మీద ఉన్న వరి కుప్పల కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలకు సాక్ష్యమని వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి సర్కార్11 నెలల్లో ఒక్క ఇల్లూ కట్టక పోగా, కూలుస్తోంది. 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏ ఇవ్వలేదు.

## గ్రూప్-3 పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల

(మొదటి తరువాయి)

పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్–3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలనీ, తొలి రోజు పేపర్–1 పరీక్షకు హాజరైన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

(మొదటి తరువాయి)

నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా జార?ండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. జార?ండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు . మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేసిన జోడో యాత్రతో దేశంలో ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని గుర్తుచేశారు. ఆ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. విద్వేషాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని తెలిపారు. అదే సందర్భంలో ఈ దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటలిస్టుల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చారని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటలిస్టులు ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే జార?ండ్ వనరులు రక్షించబడతాయని హామీ ఇచ్చారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలంటే రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో జార?ండ్ రాష్ట్రాన్ని పెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. చైతన్యం గల కాంగ్రెస్ కార్యకర్తలు జార?ండ్ రాష్టాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. జార?ండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మ్యానిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలనీ, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సభలో ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, జార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, ష%ఎ%నాజ్ అన్వర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్ ,షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..



(మొదటి తరువాయి)

మరో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కిశ్త్‌వాడ్ జిల్లాలో ఇద్దరు గ్రామ రక్షక భటులను (విలేజ్ డిఫెన్స్ గార్డ్స్) ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హతమార్చారు. దీంతో వారిని పట్టుకునేందుకు బలగాలు స్థానికంగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.

# సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

– తహసీల్దార్ రామచంద్రయ్య



మార్నింగ్ వాక్ మిత్రులతో కలిసి మొక్కలు నాటుతున్న తహసీల్దార్ రామచంద్రయ్య

**ఆమనగల్, నవంబర్ 10,(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసీల్దార్ రామచంద్రయ్య అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఉదయం మార్నింగ్ వాక్ మిత్రులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. ఈ రోజు నాటిన మొక్కలు భవిష్యత్తులో అడవులుగా మారి కాలుష్యాన్ని నివారించడంతో పాటు వర్షాలు అధికంగా పడే అవకాశాలున్నాయని దానితో రైతులు పండించే పంటకు సాగునీరు అందుతుందని అదేవిధంగా త్రాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్య కమిటీ చైర్మన్ తిరుపతి గౌడ్, మార్నింగ్ వాక్ సభ్యులు కృష్ణయ్య, నవీన్, షకీల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఆర్డీవో శ్రీను నాయక్



**చారకొండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** చారకొండ మండల కేంద్రంలోని జూపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే శరవేగంగా ముందడుగులు వేస్తోంది. కల్వకుర్తి ఆర్డీవో సభావట్ శ్రీను మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రతి విషయాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నిర్వహిస్తున్నారు. కల్వకుర్తి ఆర్డీవో సభావట్ శ్రీను సిబ్బందికి అవగాహన కల్పించడం ద్వారా సిబ్బందికి ఇబ్బంది తలెత్తకుండా అవగాహన సదస్సు నిర్వహించారు. జూపల్లి గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించాలని ఆర్డీవో శ్రీను సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, ఎంపీ ఓ వెంకటేష్, సూపర్వైజర్ లక్ష్మణ్, జూపల్లి కార్యదర్శి కాంపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# రామాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం

–ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట,నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేశంపేట మండల పరిధిలో లే మామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ కార్యసిద్ధి రామాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

# బెస్ట్ సేవా సొసైటి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి




**హైదరాబాద్, నవంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** స్థానిక చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో గల బాల బాలికలకు బెస్ట్ సేవా సొసైటి వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య దుప్పట్ల పంపిణి చేశారు. గత 8 సంవత్సరాల నుంచి ఈ సంస్థ వివిధ ప్రాంతాల్లో రకరకాల సేవలందిస్తున్న ఈశ్వరయ్య, ప్రతి చలికాలంలో అనాదలకు దుప్పట్ల పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి, కుగ్రామాలలో గల అంగవైకల్యులు, వృద్ధులు, అనాదలపై ఎక్కువ శ్రద్ధ చూపి, బచ్చు విక్రమ్ గారి సహకారంతో 300 మందికి దుప్పట్ల పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కా సువర్ణ, ఉప్పల కోటయ్య, ఎకె బిస్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలి

–టిపిటిఎఫ్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్.




**హైదరాబాద్,10 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పెండింగ్లో ఉన్న అన్ని డి ఏ లను వెంటనే ప్రకటించాలని ఆదివారం హైదరాబాదులో టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ కు ముఖ్య అతిథులుగా మరియు జిల్లా కౌన్సిల్ ఎన్నికల పరిశీలకునిగా వచ్చి రవీందర్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన 15 రోజులలో పెండింగ్ డి ఏ లను విడుదల చేస్తామని వాగ్దానం చేశారు .కానీ కనీసం రెండు వాయిదాలు డి ఏ లు అయిన ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్న క్రమంలో కేవలం ఒకే ఒక డిఏ మాత్రమే విడుదల చేయడంతో ఉపాధ్యాయులు ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు అని అన్నారు. బడ్జెట్ తో నిమిత్తం లేకుండా వరుస క్రమంలో ఉన్న ఆర్థిక బిల్లులు వెంటనే విడుదల చేయాలని,మార్చి 31 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ను తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారుగా 11000 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు 2014 తర్వాత పాఠ్యపుస్తకాల కరికులంలో మార్పులు చేయనందువలన నూతనంగా జరుగుతున్నటువంటి సాంకేతిక సాంఘిక ఆర్థిక శాస్త్రీయ ఆవిష్కరణలు మార్పులు విద్యార్థులకు తెలియకుండా పోతున్నాయి. కావున సిలబస్ ని సవరించాలని రవీందర్ విజ్ఞప్తి చేశారు . జిల్లా కౌన్సిల్కు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర ప్రసాద అధ్యక్షత వహించగా కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి రాంబాబు ప్రవేశపెట్టారు.సభ్యులు అందరు నివేదికను ఆమోదించారు. ఎన్నికల పరిశీలకులు ఎం.రవీందర్ ఇప్పుడున్న కౌన్సిలును రద్దు చేసి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. జిల్లా సభ్యులుకొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు హైదరాబాద్ జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు గా పి వెంకటేశ్వర ప్రసాదు ప్రధాన కార్యదర్శిగా బి.రాంబాబు ఉపాధ్యక్షులుగా డాక్టర్ సురేందర్ ,సీతారామశాస్త్రి ,ఎం వెంకటేశ్వర్ రెడ్డి, గీత, కామేశ్వరి శివానంద్, జగదీశ్వర్ కార్యదర్శులుగా సోమిరెడ్డి ,ఏ రవి ,ఏ.వి రమణ ,జి సురేష్ ,జె వెంకటేష్ ,అన్నపూర్ణ, అర్షియా రాష్ట్ర కౌన్సిలర్ గా ఎస్ రామానందయ్య ,ఎం వెంకటరమణ ,ఏ రమణారావు లను ఎన్నుకోవడం జరిగింది తనంతరం జిల్లా అధ్యక్షుడు పి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్న అద్దె భవనాలున్న ప్రభుత్వపాఠశాలలకు కూడా ఉచిత విద్యుత్తు , పాఠశాలలకు పరిశుభ్రతకు నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.

# కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘన స్వాగతం



**కల్వకుర్తి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి మండల పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లండన్ పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువతో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, రషీద్, మారేడ్పల్లి శీను, రాజశేఖర్, నిజాం, భరత్ గౌడ్, అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల కోసం స్పెషల్ డ్రైవ్

**అంబర్పేట, నవంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జాతీయ ఎన్నికల అధికారుల ఆదేశానుసారం, స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా నవంబర్ 9, 10 తేదీల్లో విస్తృతంగా ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫార్మ్ 8 ద్వారా ఓటర్ లిస్టులలో మార్పులు, చేర్పులు, ఫామ్ 7 ద్వారా చనిపోయిన వారివి, షిఫ్ట్ అయిన వారివి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు. అంబర్పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ, "కేంద్ర ఎన్నికల సంఘం తలపెట్టే కార్యక్రమాలను సక్రమంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం జిహెచ్ఎంసి అధికారులపై ఉంది. కానీ పర్యటించిన ప్రాంతాల్లో చాలా పోలింగ్



బూత్ సెంటర్లలో బిఎల్వోల హాజరు సక్రమంగా లేదని, బిఎల్వోలుగా ఉన్న అధికారులను ఇంటింటి వినియోగించడం సరైన పద్ధతి కాదని" అన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన డ్రాప్ లిస్టులో చాలా తప్పులు ఉన్నాయని, వాటిని సరిచేయాలంటే కచ్చితంగా బిఎల్వో అధికారుల చేతనే సాధ్యపడుతుందని, ఈనెల 28వ తేదీ వరకు క్లేమ్స్ అండ్ అబ్జెక్షన్స్కు అవకాశం కల్పించి, బిఎల్వో విధులు నిర్వహిస్తున్న అధికారులను ఇంటింటి సర్వే కేటాయించడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎన్నిసార్లు ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 ద్వారా దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ, వారికి ఓటర్ లిస్టలలో ఎలాంటి మార్పులు చేర్పులు చేయకుండా కొనసాగుతుండడం ప్రజలు అసహనానికి గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి భాస్కర్, వంగూరి సుధాకర్, ఎల్లంకి రవి, నాగరాజు చారి, పాకాల విజయ శేఖర్, సిహెచ్ నరసింహారావు, అనిల్ కుమార్, బిఎల్ఓ సూపర్వైజర్ ఆఫీసర్లు, వివిధ పోలింగ్ బూతుల బిఎల్వో అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఆర్డీవో శ్రీను



**వంగూర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వంగూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే భాగంగా, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు ఈరోజు సర్వేను పరిశీలించారు. సర్వే నిర్వహించడానికి ఎన్యుమరేటర కు కుటుంబ యజమానులు తమ ధృవపత్రాలు అందిస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిశీలిస్తారని తెలిపారు. సర్వేకు సంబంధించిన స్టేషనరీ అందిందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగూరు తాసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో విజయభాస్కర్, మండల విద్యాధికారి మురళీమోహన్, డిటి వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు సహకరించాలని కోరారు.

# స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేసిన బాల్యమిత్రులు

**పెబ్బేరు నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెబ్బేరు పట్టణానికి చెందిన రాజేశ్వరి కూతురు అలేఖ్యకు వెన్నెముక ఆపరేషన్ జరగడంతో 2001-2002 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి మిత్రులు రాజేశ్వరి కుటుంబానికి ఆధారంగా ఉండే ఆమె భర్త గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో కుటుంబ%శీ% పోషించడం భారంగా మారింది. ఈ



విషయం తెలుసుకున్న ఆమె పదో తరగతి స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం స్నేహితురాలు రాజేశ్వరికి 60,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా ఆమె కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ఇచ్చే డబ్బులను పాప ఆరోగ్యానికి ఉపయోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సింగల్ విండో డైరెక్టర్



**వెల్దండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండలానికి చెందిన కాలే వెంకటయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, ధైర్యం చెప్పి, మరింత సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, గుద్దటి కిష్టాలు, గంగ పోగు సాయిబాబా, గడుసు పెంటయ్య, దాసరి మహేష్, గంగ పోగు ఆంజనేయులు, గుద్ధ అశోక్, పుట్ట శివ, ఎండి సమీర్, మక్కా భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘన స్వాగతం



**శంషాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

లండన్ పర్యటన ముగించుకొని ఆదివారం మధ్యాహ్నం స్వదేశానికి చేరుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు, కసిరెడ్డి నారాయణరెడ్డికి శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కెఎన్ఆర్ సేవాదళం అధ్యకుడు బాబా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం నాయకులు విజయ్ రాథోడ్,సేవాదళం సభ్యులతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.


# మృతుని కుటుంబానికి 22 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మాదిగ యువసేన నాయకులు



**వెల్దండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల కేంద్రంలో కాలే వెంకటయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాదిగ యువసేన నాయకులు, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు మాదిగ యువసేన నాయకులు 22 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాదిగ యువసేన నాయకులు, మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్, గుద్దటి రామస్వామి, గుద్దటి చిన్న అంజయ్య, జనార్ధన్, మంగళగిరి సత్యం, గుద్దటి కిష్టాలు, జోగు రవికుమార్, ఈదులపల్లి అనిల్ కుమార్, దాసరి మహేష్, గంగ పోగు సాయిబాబా, ఈదులపల్లి జగన్, గుద్దటి ఈశ్వర్ కుమార్, గుద్దటి శ్రీశైలం, దాసరి లింగమయ్య, అర్జున్, నకరికంటి శేఖర్, గంగ పోగు ఆంజనేయులు, ఈదులపల్లి రాజు, గంగ పోగు ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత



**పర్వతగిరి,నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

విద్యుదాఘాతానికి గురై ఆవు మృతిచెందిన సంఘటన పర్వతగిరి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు కొల్లూరి దేవేందర్ దినచర్యలో భాగంగా శనివారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఆవుకు మేత వేసి ఇంటికి వెళ్ళిపోయాడు. తలకు కట్టిన తాడును తెంపుకొని దగ్గర్లో ఉన్న వరి పొలాన్ని తినడానికి వెళ్లగా క్రిందికి ఉన్న డి.టి.ఆర్ (ట్రాన్స్ఫార్మర్)కు వచ్చే లెవన్ కేవీ వైరు ఆవుకు తగిలి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు రైతు తెలిపాడు. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారులతో పాటు, స్థానిక వెటర్నరీ డాక్టర్ కూడా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆవు విలువ సుమారు రూ. 50వేలు ఉంటుందని,ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని రైతు కొల్లూరి దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఆకుతోటపల్లి రమేష్ కు నెహ్రూ జాతీయ పురస్కారం అభినందనీయం



సేవా కార్యక్రమాల్లో రమేష్



ఆకుతోటపల్లి రమేష్ ను సన్మానిస్తున్న ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు

**ఆమనగల్ నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మనిషి మనిషికి సహాయం అందించే విషయంలో నూటికి ఒక్కరో ఇద్దరో ఉంటారు. ఆ ఒక్కరో ఇద్దరిలో ఆకుతోటపల్లి రమేష్, ఒక్కరు కావడం అభినందనీయం. తాను నేర్చుకున్న కులవృత్తి కటింగులు గడ్డాలు చేయడం అది చేస్తేనే తన కుటుంబం నడిచే పరిస్థితి. తన పిల్లల్ని చదివిస్తూ తన నమ్ముకున్న వాళ్లకు అండగా ఉంటూ ఈ సమాజానికి తన వంతు సహాయం ఏదైనా చేయాలనే ఒక సంకల్పం రమేష్ ను 18 సంవత్సరాల నుండి తనకున్న వృత్తి నైపుణ్యతతో ఈ సమాజం పట్టించుకోని వ్యక్తులు రోడ్లపై పిచ్చివాళ్లుగా. బిచ్చగాళ్ళుగా, తిరుగుతూ ఉంటారు వారికి ఇల్లు ఉండదు బంధువులు బంధాలు ఉంటాయో లేదో తెలియదు, కానీ వారు మాత్రం రోడ్లపైనే తిరుగుతూ బిక్షటన చేస్తూ జీవిస్తుంటారు, అలాంటి వారికి తల వెంట్రుకలు పెరిగింది అన్న కనీస ఆలోచన కూడా ఉండని వ్యక్తులు ఆ వ్యక్తుల్ని రమేష్ చేరదీసి వారికి కేశఖండన చేసి స్నానాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి చిరిగిన బట్టలు తొలగిస్తూమంచి బట్టలు అందించే



సంఘ సేవకులు ఆకుతోటపల్లి రమేష్

మానవతావాది ఆకుతోటపల్లి రమేష్. గవర్నమెంట్, ప్రవేటు కార్పోరేట్ హాస్పిటల్స్ నందు రోజుల తరబడి వైద్య సహకార పొందుతున్న మతిస్థిమితం లేని వారికి, క్యాన్సర్ బాదనపడిన రోగులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద విద్యార్థులకు తన వంతు కర్తవ్యంగా ఉచితంగా కేశఖండన చేసి ఈ సమాజలో జీవిస్తున్న తాను తన వంతు రుణం తీర్చుకోవడం లో రమేష్ కొడిచర్ల అభినందనీయుడు 18 సంవత్సరాల సుదీర్ఘ సేవను గుర్తించిన ఆర్కే ఫౌండేషన్ లయన్ డాక్టర్ రంజిత్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ కింగ్ కోటిలో ఉన్న తెలంగాణ సారస్వత పరిషత్, కార్తీక మాస నాట్య మహోత్సవం మరియు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా, వివిధ రంగాల్లో సేవ చేస్తున్నటువంటి వారిని గుర్తించి. నెహ్రూ జాతీయ విశిష్ట సేవ పురస్కారం అవార్డును ప్రముఖ సామాజిక సేవకులు ఆకు తోటపల్లి రమేశ్ కు నెహ్రూ జాతీయ విశిష్ట సేవ పురస్కారం. అవార్డులు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఆర్కే ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రంజిత్ గారికి రమేష్ కొ డిచెర్ల ధన్యవాదములు తెలుపుకోవడం జరిగింది,ప్రముఖ సామాజిక సేవకులు రమేశ్ కోడిచెర్ల అత్యున్నతమ పురస్కారాలు అందుకున్నందుకు ఆకు తోటపల్లి గ్రామ పెద్దలు యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# లండన్ లో "ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే" కార్యవర్గ సమావేశం





- మహబూబ్నగర్ జిల్లాకి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాయి బాబా కోట్ల బీ.ఆర్.యస్ లో చేరిక
- రానున్న రోజుల్లో సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్నిప్రశ్నించడానికి ప్రత్యేక ప్రణాళిక

**లండన్ నవంబర్,10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎన్నారై టి. బీ.ఆర్.యస్ యూకే కార్యవర్గ సమావేశాన్ని లండన్ లో నిర్వహించినట్టు అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎఫ్డీసి మాజీ చైర్మన్ మరియు ఎన్నారై టి.బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం ముఖ్య అతిధిగా హాజరయినట్టు అశోక్ గౌడ్ తెలిపారు. ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం సభ్యులందరితో మాట్లాడుతూ ..ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం పూర్తయినా, హామీలిచ్చిన ఏది కూడా అమలు చేయకపోవడం, రాష్ట్రంలో ఒకఅరాచక పాలన కొనసాగించడం, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఇలా రాష్ట్రాన్ని మళ్ళీ ఇరవై సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్తున్న సందర్భంగా రానున్న రోజుల్లో బాధ్యత గల బీ.ఆర్.యస్ కార్యకర్తలుగా ప్రజల పక్షాన నిలబడి సోషల్ మీడియా వేదికగా, అలాగే లండన్ లో ప్రత్యేక నిరసన కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. పార్టీ అధ్యక్షులు కెసిఆర్ అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతీ పిలుపుకి స్పందించి అన్ని కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని నిర్ణయించినట్టు ఉపాధ్యక్షుడు నవీన్ రెడ్డి తెలిపారు. మహబూబ్నగర్ జిల్లాకి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాయి బాబా కోట్ల అనిల్ కూర్మాచలం ఆధ్వర్యంలో బీ.ఆర్.యస్పార్టీ లో చేరడం జరిగింది. సాయి బాబా కోట్లమహబూబ్నగర్ జిల్లా కల్వకుర్తి నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పని చేసికాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. యూకేవచ్చిన తరువాత ఎక్కడికి వెళ్లినా కెసిఆర్ ,కేటీఆర్ పది సంవత్సరాల ప్రగతి పై అందరూమాట్లాడుతుంటే ఇన్ని సంవత్సరాలు కాంగ్రెస్ లో ఉండి వీరిని వ్యతిరేకించినందుకు చాలాబాధపడ్డానని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా తెలంగాణ ప్రజలకు మేలు జరగాలంటే కెసిఆర్ గారినాయకత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో బీ.ఆర్.యస్ పార్టీ లో చేరుతున్నట్టు సాయి బాబా కోట్లతెలిపారు. ఒకరాజకీయ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పని చేసి ఎంతో కష్టపడి, నేడు అధికారం వచ్చినప్పుడుఅందులో ఉండకుండా తెలంగాణ అభివృద్ధి కేవలం కెసిఆర్ గారి నాయత్వంతోనే జరుగుతుందని భావించిబీ.ఆర్.యస్ పార్టీ లో చేరిన సాయి బాబా కోట్ల ను అభినందించి, రానున్న రోజులల్లో వారికితగిన గౌరవం పార్టీ ఇస్తుందని, అలాగే వారి అనుభవాన్ని నాయకత్వాన్ని కూడా పార్టీ ఉపయోగించుకుంటుందని,వారిని పార్టీలోకి అనిల్ కూర్మాచలం స్వాగతించారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ప్రశ్నిస్తామని క్షేత్రస్థాయిలో నాయకులని కార్యకర్తలనిసమన్వయం చేసుకుంటూ ప్రజలకు అండగా ఉంటామని, ముఖ్యంగా సోషల్ మీడియా వేదిక ద్వారా ఉధృతంగాకాంగ్రెస్ పార్టీని నిలదీసి వీరి అరాచక పాలనను మోసాలను ఎండగట్టి ప్రజలకు దేశానికి తెలిసేలాచేస్తామని ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల తెలిపారు. కార్యవర్గ సభ్యుల ఆలోచనలు సలహాలతో ప్రత్యేక కార్యాచారణ రూపొందించినట్టు అడ్వైసరిబోర్డు వైస్ చైర్మన్ సీక్క చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే ఏర్పాటు చేసిన పద్నాలుగు సంవత్సారాలైన సందర్భంగా ముఖ్య నాయకులంతా కేక్ కట్ చేసి వార్షికోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు గణేష్ కుప్పలా మాట్లాడుతూ యూకే లో వివిధ వేదికల్లో పాల్గొన్నప్పుడు ఇప్పటికీ కెసిఆర్ కేటీఆర్ గార్ల ప్రగతి గురించే వివిధ రంగాలకు చెందిన విదేశీయులు ప్రస్తావిస్తున్నారని, తెలంగాణ ఏం కోల్పోయిందో రానున్న రోజుల్లో ప్రజలకు ఇంకా అర్థమవుతుందని తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యకోసం లండన్ వచ్చిన బీ.ఆర్.యస్ వీ రాష్ట్ర నాయకులు శ్రవణ్ రెడ్డి కూడా సమావేశం లో హాజరై, ఉద్యమ సమయం నుండి లండన్ వేదికగా ద్వారా ఎన్నారై బీ.ఆర్.యస్ చేస్తున్న సేవలని చూశానని , నేడు ఇక్కడికి వచ్చి అందరితో కలిసి మళ్ళీ కెసిఆర్ గారి నాయకత్వంలో గులాబీ జెండా ఎత్తుకొని తెలంగాణ ప్రజల కోసం పని చేయడం సంతోషంగా ఉందని, నేను రాగానే నాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన బీ.ఆర్.యస్ కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపి, రానున్న రోజుల్లో అదే స్పూర్తితో ఇక్కడ ఇచ్చిన ప్రతీ బాధ్యతను నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రవణ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే కార్యవర్గ సభ్యులు అశోక్ గౌడ్ దూసరి, నవీన్రెడ్డి, రత్నాకర్ కడుదుల,సీక్క చంద్రశేఖర్ గౌడ్, రవి ప్రదీప్ పులుసు, శ్రీధర్ రావు, ప్రవీణ్ వీర, సురేష్ గోపతి, వెంకట్ రెడ్డిదొంతుల, హరినవాపేట్, సతీష్ రెడ్డి బండ, రవి రేతినేని, గణేష్ కుప్పాల, శ్రీకాంత్ జెల్లా, సురేష్ బుడగం, గొట్టెముక్కల సతీష్రెడ్డి, రమేష్ ఎసెంపల్లి, అబుజార్, గణేష్ పాస్తం,మధుసూదన్ రెడ్డి, మల్లా రెడ్డి, ప్రశాంత్ కటికనేని,రామకృష్ణ, రాజేష్ వర్మ, శ్రవణ్ , సాయి బాబా కోట్ల, అంజన్ రావు, తరుణ్, ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# విట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సైన్స్ దినోత్సవం

-మనిషి జీవితంలో సైన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి





షాద్ నగర్,10 నవంబర్(నీలగిరి ఎక్స్ ప్రెస్): షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండల విట్యాల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టుల తోటి సైన్స్ ఎగ్జిబిషన్ పాఠశాలలో నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి తెలిపారు. ఈ సందర్భంగా విట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి మాట్లాడుతూ మనిషి జీవితంలో సైన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దురాచారాలను రూపుమాపుతుందని, ఆహార పంటల వాణిజ్య పంటల ఉత్పత్తిని పెంచి రైతులకు లాభాలు తేవడంలో ముఖ్యభూమిక పోషిస్తుందని, మనిషి పుట్టుక సైన్స్ తోనే ప్రారంభమవుతుందని కాబట్టి విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ ప్రయోగాలు చేస్తూ చుట్టుపక్కల పరిసరాలను గమనిస్తూ దేశానికి ఉపయోగపడేటువంటి మంచి శాస్త్రవేత్తలు కావాలని, శాంతి నెలకొల్పాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదుకు సొంతూరుకు వెళ్లాలా?

హైదరాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుంది. నవంబర్ 6న సర్వే ప్రారంభమైంది, ఈనెల 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఇంటికి సంబంధించిన నంబరు, యజమాని పేరు నమోదు చేసిన తర్వాత స్టిక్కరింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. అందుకు అనుగుణంగా 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి వారికి సర్వే బాధ్యతలు అప్పగించారు. గ్రామాల్లో స్టిక్కరింగ్ పూర్తి కాగా, పట్టణాలు, నగరాల్లో కొన్ని ఇండ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు నేటితో పూర్తి చేస్తారు. నేటి రెండోదశలో కుటుంబ వ్యక్తిగత వివరాలను ఎన్యూమరేటర్లు సేకరిస్తారు. ప్రతి ఇంటికి




వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి వివరాలను నమోదు చేస్తారు. ఇందులో భాగంగా వృత్తి, వ్యాపారం, ఉద్యోగాల కోసం స్వగ్రామం వదిలి దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో ఉంటున్నవారు సొంతూళ్లకు వెళ్ళాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే, అక్కడే ఎన్యూమరేటర్ల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో అడ్రస్ ఉన్న చోటుకు మాత్రమే వెళ్లాల్సిన అవసరం లేదని, ఉన్నచోటే వివరాలు చెబితే సరిపోతుందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆధార్, మొబైల్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలను తెలపాలని, ఆధార్, రేషన్‌కార్డు, ధరణి పాసుపుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే ఈజీగా ఉంటుందని చెప్పారు. సర్వే కోసం వచ్చిన ఎన్యూమరేటర్లకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు వెల్లడించారు.

# ధూమ్ ధామ్ గా దున్నపోతుల విన్యాసాలు

-షాద్నగర్ పట్టణంలో ఘనంగా యాదవ్ సమ్మేళనం సంబరాలు

-కార్యక్రమానికి హాజరైన యాదవ సోదరులు,పార్టీలకతీతంగా నాయకులు

-కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



షాద్ నగర్ నవంబర్ 10, (నీలగిరి ఎక్స్ ప్రెస్) షాద్ నగర్ పట్టణంలో ఈరోజు యాదవ సోదరులు సదర్ సమ్మేళనాన్ని ధూమ్ ధామ్ గా నిర్వహించారు. యాదవ సదర్ సమ్మేళన కమిటీ ఆహ్వానించిన విధంగానే అన్ని పార్టీల నాయకులు హాజరయ్యి వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమంలో అందరూ నాయకులతోపాటుగా కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరయ్యారు. ఆమెను యాదవ సదర్ సమ్మేళనం కమిటీ ఘనంగా సత్కరించి వేదిక నలంకరింపజేశారు. యాదవ సదర్ సమ్మేళన సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ యాదవ సోదరులుసదర్ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని, సదర్ సమ్మేళనంతో యాదవుల ఐక్యత బలపడుతుందని, శ్రీకృష్ణ వారసులైన యాదవులు సదరు సమ్మేళన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారని తెలుపుతూ, నేను కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకుచాలా ఆనందంగా ఉందని, యాదవులందరూ నీతి నిజాయితీ కలవారని తెలుపారు. యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని, ఆర్థికంగా బలపడాలని, శ్రీకృష్ణుని వారసత్వంతో నీతి నిజాయితీగా బతకాలని ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా యాదవ సదర్ కమిటీ సభ్యులు ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి పోలింగ్ బూత్ లో డబుల్ ఓట్లు ఉంటే తొలగించాలి

-బి ఎల్ వో లకు కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ప్రెస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో డబల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం - 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఇంటింటి సర్వే సమగ్రంగా చేయాలి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని బండారు నగర్ లో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్,బీఎల్ఓ లు, ఎన్యుమరేటర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వులవ కట్టు చారుతో ఆరోగ్యానికి మేలు



హైదరాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో విరివిగా వాడే వులవ కట్టు చారు, కిడ్నీ సమస్యలతో పాటు సుగర్, గుండె సమస్యలపైన బాగా పనిచేస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు అని సామాజిక కార్యకర్త దండు నరేష్ తెలిపారు. వులవలు బాగా నీటిలో ఉడికించి తీసిన రసం తో చింతపండు, బియ్యం పిండి కలిపి చేసే ఈ వులవ కట్టు చారు, రాత్రి చేసి పొద్దున్నే తింటే మరింత రుచికరంగా ఉంటుంది. తాలింపులో ఉల్లిపాయలు, వెల్లిపాయ రెమ్మలు వేసి చేయడం వలన ఇది మరింత ఆరోగ్యకరం అవుతుంది. శీతాకాలంలో శరీరం వెచ్చగా ఉండేందుకు ఇది చాలా ఉపయోగకరమని అంటారు. ఈ చారు కేవలం రుచికరంగానే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని దండు నరేష్ తెలియజేశారు.

## జాగీర్ భూముల రైతులకు మద్దతు తెలిపిన గంగిరెద్దుల సంఘం నాయకులు



కల్వకుర్తి నవంబర్,10((నీలగిరి ఎక్స్‌ప్రెస్) కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ పరిధిలో జాగీర్ భూముల కొరకై 120 కుటుంబాలు 6.రోజులుగా తర్నికల్ గ్రామం మధ్యలో వంటావార్పుతో ధర్నా చేయడం జరుగుతుంది అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో గ్రామ రైతులు ధర్నాకు అందరి మద్దతు కూడగట్టడంలో విజయంపై అడుగులు ముందుకు వేస్తున్నారు కొందరు అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా జాగీర్ భూముల వ్యవహారము రోజురోజుకు ఉగ్రరూపాన్ని తలపించేలా ఈ వ్యవహారము కనిపిస్తుంది రైతులు సస్య మీరా అన్నట్టు కనబడుతుంది ఏనాడు జాగిరి భూముల ఉసేత్తని వారు ఇప్పుడు తమదేనంటూ హడావిడి చేస్తూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు రైతులకు సంఘీభావంగా గంగిరెద్దుల సంఘం వారు ధర్నాలో పాల్గొనడం జరిగింది ఈ ధర్నాలో పాల్గొన్న రైతులు కిరణ్ రెడ్డి భాను రాజేందర్ రెడ్డి సక్రు రెడ్యా అంజి బచ్చలకూర శ్రీశైలం ఎండి నబి తదితర నాయకులు పాల్గొన్నారువార్తపై స్పందించి జాగీర్ భూముల రైతులను ఆదుకోవాలని తర్నికల్ గ్రామ ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త జన్మదిన వేడుకలు



హైదరాబాద్,10, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహాసభ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్ గుప్తా, ఊరె లక్ష్మణ్ గుప్తా, సామాజిక వేత్త నీల రవీందర్, పోల బాలరాజు, శివ కరుణాకర్, నీల శ్రీ వర్ధన్ తదితరులు ప్రత్యేకంగా పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. లక్ష్మీనారాయణ గుప్త ఆర్యవైశ్య సంఘంలో సేవలందిస్తూ, సామాజిక సేవలోనూ విశేష కృషి చేస్తున్నారని మహాసభ నేతలు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం, సుదీర్ఘాయుష్షు, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై కారు బోల్తా: ఇద్దరు మృతి



ముచ్చర్ల, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) హైదరాబాద్ నుండి కడ్తాల్ వైపు వెళ్తుండగా, కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గేటు సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన కారు చెట్టును ఢీకొనడంతో కారు బోల్తా పడి, ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఘటనా స్థలంలోనే మరణించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# షాద్నగర్ పట్టణంలో ఘనంగా యాదవ్ సమ్మేళనం సంబరాలు

-ధూమ్ ధామ్ గా దున్నపోతుల విన్యాసాలు
-కార్యక్రమానికి హాజరైన యాదవ సోదరులు నాయకులు



షాద్ నగర్ నవంబర్ 10 ,(నీలగిరి ఎక్స్ ప్రెస్) కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా సినీ నటి కరాటే కళ్యాణి షాద్ నగర్ పట్టణంలో ఈరోజు యాదవ సోదరులు సదర్ సమ్మేళనాన్ని ధూమ్ ధామ్ గా నిర్వహించారు. యాదవ సదర్ సమ్మేళన కమిటీ ఆహ్వానించిన విధంగానే అన్ని పార్టీల నాయకులు హాజరయ్యి వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా సినీ నటి కరాటే కళ్యాణి హాజరయ్యారు. ఆమెను యాదవ సదర్ సమ్మేళనం కమిటీ ఘనంగా సత్కరించివేదిక నలంకరింపజేశారు. యాదవ సదర్ సమ్మేళన సందర్భంగా కరాటే కళ్యాణి మాట్లాడుతూనేను కూడా యాదవ బిడ్డనైనందుకు గర్వపడుతున్నానని, నన్ను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నందుకు సంతోషంగా ఉందని, యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని, ఆర్థికంగా బలపడాలని, శ్రీకృష్ణుని వారసత్వంతో నీతి నిజాయితీగా బతకాలనిఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా యాదవ సదర్ కమిటీ సభ్యులు ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుమలలో టీటీడీ నూతన పాలకమండలి సమావేశం



తిరుమల, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలకమండలిని ప్రకటించింది. ఈ పాలకమండలిలో 25 మంది సభ్యులు, నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. టీవీ5 చానల్ అధినేత బీఆర్ నాయుడు (బొల్లినేని రాజగోపాల్ నాయుడు) చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో, టీటీడీ నూతన పాలకమండలి నవంబరు 18న తొలిసారిగా సమావేశమవుతుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో ఉదయం 10.15 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

## కుటుంబ సమగ్ర సర్వేను ప్రారంభించిన ఎంపీడీవో



ఊరుకొండ నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) ఊరుకొండ మండల పరిధిలో సమగ్ర సర్వే ఇంటింటికి సర్వే లో భాగంగా రేవెల్లె తిమ్మనపల్లి ఉర్కొండ ఊరుకొండ పేట గ్రామాలను సందర్శించి ఎ న్యూ మ లెటర్ చేపడుతున్న సమగ్ర సర్వేను పరిశీలించడం జరిగింది ప్రశ్నలకు అనుగుణంగా అధికారులు సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది ఊరుకొండ మండలంలోని గ్రామాల ప్రజలు సమగ్ర సర్వే సిబ్బందికి సహకరించవలసిందిగా కోరడం జరిగింది. 6 గురు సూపర్వైజర్లు సమగ్ర సర్వే పాల్గొనడం జరిగింది సిబ్బంది సరళని పర్యవేక్షిస్తున్నారు ప్రజలు అందరు సహకరిస్తే తొందరగా పని పూర్తి అవుతుందని ఎంపీడీవో తెలపడం జరిగింది

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి




రఘునాథపల్లి, నవంబర్,10 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగి ఉన్నత స్థానంలో ఉండాలని రాష్ట్ర ఆర్యవైశ్య కౌన్సిలర్ సభ్యులు పోకల శివకుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరెల ఉపేందర్, శ్యామ్ శెట్టి శంకరయ్య, ఓరుగంటి శంకర్ లింగం, దుద్దిల్ల రాజేందర్,వెంకటరమణతదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టు శ్రీనివాస చారి కి ఘన నివాళులు అర్పించిన యూనియన్ నేతలు

-ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..
-టీయూడబ్ల్యూజే ఐజేయు ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్



వనపర్తి నవంబర్ 10 (నీలగిరి ఎక్స ప్రెస్): ఇటీవల అనారోగ్యానికి గురై గత పది రోజుల క్రితం మృతి చెందిన కొత్తకోట నమస్తే తెలంగాణ విలేఖరి శ్రీనివాసచారికి టీ యు డబ్ల్యూజే ఐజేయు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి పెద్దమందడి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సూరంపల్లి గోపాల్ చారి బుద్వేష్ లు ఘనంగా నివాళులర్పించారు . ఆదివారం శ్రీనివాసులు చారి సొంత గ్రామమైన పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి వారు హాజరై శ్రీనివాసులు చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా యూనియన్ నేతలు జర్నలిస్టు శ్రీనివాస చారి సతీమణి ప్రభావతి నీ ఇద్దరు కూతుళ్లను పరామర్శించరు వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తో ఇప్పటికే చర్చించడం జరిగిందని ప్రెస్ అకాడమీ ద్వారా అందాల్సిన బెనిఫిట్స్ ను త్వరలోనే అందిస్తామని ప్రెస్ అకాడమీ చైర్మన్ హామీ ఇచ్చినట్లు యూనియన్ నేతలు పేర్కొన్నారు.. వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి సహకారంతో దొడగుంటపల్లిలో జర్నలిస్టు శ్రీనివాస చారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి ఉన్నందున దశదినకర్మకు రాలేకపోయారని ఎన్నికల అనంతరం జర్నలిస్టు శ్రీనివాస చారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శిస్తారని యూనియన్ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్ తెలిపారు.. పేదరికంలో ఉన్న జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకున్న నాయకులకు ప్రజాప్రతినిధులకు వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కొత్తకోట పట్టణానికి చెందిన పలువురు నాయకులు. జర్నలిస్టు శ్రీనివాసులు చారి స్నేహితులు. దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు..

# ప్రతిపక్షాల వల్ల కాదు ప్రజా ఉద్యమాల వల్లనే సాధ్యం

- వైద్యశాలలో మందుల కొరత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత
-గంగవరం రామకృష్ణారెడ్డి



వనపర్తి నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలు తమ పాత్ర పోషించడం లేదని ప్రజలు చట్టబద్ధమైన ఉద్యమాల ద్వారా తమకు రాజ్యాంగబద్ధమైన మౌలిక సదుపాయలను సాధించుకోవాలని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న, ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత, విద్యాలయాల్లో ఉపాధ్యాయుల కొరత, ఉన్న ఉపాధ్యాయులను సర్వేల పేరుతో పనిచేయించట్లేదని, వీటిని గమనించకుండా ప్రతిపక్షాలు నిద్రమత్తులో ఉన్నట్లు ఆయన అన్నారు. బిఆర్ఎస్ బిజెపి లు ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను చూసి లో లోపల ఆనంద పడుతున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసే విధంగా ప్రయత్నం చేయలేకపోతున్నారని, ప్రాథమిక విద్య నాశనమైతుంటే ప్రతిపక్షాలు పట్టించుకోవట్లేదని, ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వడంలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయని, మైకుల ముందు కొట్లాడి, మనమంతా ఒక్కటే అనే ధోరణిలో వారు ఉంటారే తప్ప ప్రజలకు ముమ్మాటికి మేలు చేరని ఆయన అన్నారు. ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయాలంటే ప్రతిపక్షం గట్టిగా నిలదీయాలి, అలా నిలదీయాలంటే గత ప్రభుత్వం నిజాయితీగా పని చేసి ఉండాలి మరియు ప్రతిపక్షంలో ఉన్న సభ్యులందరూ ప్రజపక్షంలో నిలబడాలి కానీ తెలంగాణలో ఇది ఏనాడు జరగట్లేదు అని మరో ప్రజా ఉద్యమం ద్వారాసాధ్యమవుతుందని ఆయన అన్నారు.

# కెసిఆర్ టవర్ లో పర్యటించిన తుమ్మల యుగంధర్



/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఖమ్మం టేకులపల్లి కెసిఆర్ టవర్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కెసిఆర్ టవర్లో జరుగుతున్న పరిస్థితులన్నీ అడిగి తెలుసుకున్నారు. గంజాయిస్మగ్లింగ్ మత్తుపదార్థాలు అలాగే బైక్ రీడింగ్స్ అలాగే ఇంకా అనేకమైన ప్రజలకు అబిష్టమైన కార్యక్రమాలన్నిటికి త్వరలోనే చెక్ పెడతామని హామీ ఇచ్చారు. కెసిఆర్ టవర్స్ జిమ్ దగ్గర లైటింగ్ లేని కారణం అక్కడికి పాములు విష పురుగులు వస్తూ ఉంటాయి. చిన్నపిల్లలు ఆడుకునే గ్రౌండ్ కనుక పిల్లలకు కానీ పెద్దలకు గాని ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటన లేకుండా మూడు నాలుగు రోజుల్లో అక్కడ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బైక్ రైడింగ్ విషయంలో రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేసి విషయంలో కూడా త్వరలో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ టవర్స్ సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్, గౌరవ సలహాదారులు రణం సురేష్,ట్రెజరర్ పాస్టర్ బి ఆడమ్, గాలివేణు, సమీరా, జావేద్, నాగేశ్వరరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శిగా వి. వెంకటన్న గౌడ్



పెబ్బేరు నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్): బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శిగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వై. శాఖాపూర్ గ్రామానికి చెందిన వి. వెంకటన్నగౌడ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వి. వెంకటన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానని, నాపై నమ్మకముంచి బాధ్యత అప్పజెప్పిన చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్,రాఘవేందర్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్,కోళ్ల వెంకటేష్,బీఎస్పీ రాష్ట్ర నాయకులు సత్యం సాగర్,ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం,సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, యాపర్ల మాజీ ఎంపీటీసీ, విక్రమ్ గౌడ్,వై శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి యాదవ్, గౌడ్ సంఘం నాయకులు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.